10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శుక్రవారం 10 జనవరి 2025 పేజీలు 8

## సికింద్రాబాద్ - చర్లపల్లి రైల్వే టెర్మినల్..10 నిమిషాలకో బస్సు

కొత్తగా ప్రారంభమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి పలు ప్రధాన రూట్లకు TGSRTC కొత్త బస్ సర్వీస్ లను నడపనున్నట్లు అధికారులు ప్రకటించారు. సికింద్రాబాద్, బోరబండ, ఉప్పల్ రింగ్ రోడ్, వంటి ప్రధాన ఏరియాల నుంచి చర్లపల్లి రైల్వే టైంకు ఆర్టీసీ బస్సుల

- మిగతా 2లో...






100 ఫీట్ల రోడ్డుకు అడ్డంగా ప్రణీత్ అంటీలలో ప్రహరీగోడ నిర్మాణం..

# ఓల్డ్ హైదరాబాద్ రోడ్డుకు..! అడ్డంకులు తొలగించండి

**ప్రణీత్ అంటీల మీదుగా మల్లంపేట్‌కి ఉన్న 100 ఫీట్లరోడ్డు పునరుద్ధరించాలని హైడ్రాకు ఫిర్యాదు..**

- ఫిర్యాదును పరిశీలించి 15 రోజుల్లో చర్యలు తీసుకోవాలని హెచ్ఎండిఏ ఆదేశాలు బేఖాతర్..
- హెచ్ఎండిఏ గత నవంబర్ 13న ఆదేశాలు జారీచేసినా.!నిజాంపేట్ కమిషనర్ నిర్లక్ష్యం..
- బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు గురువారం మరోసారి హైడ్రాకు ఫిర్యాదు..
- దూర భారాన్ని తగ్గించి రాకపోకలు యధావిధిగా కొనసాగించేలా చర్యలకు స్థానికుల డిమాండ్..
- హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లోనూ..! విలేజ్ మ్యాప్‌లోనూ ఉన్న 100 ఫీట్ల రోడ్డు భౌతికంగా మాయం..
- మాస్టర్ ప్లాన్‌లో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ బాచుపల్లి ప్రణీత్ అంటీల మీదుగా కత్వ చెరువు వరకు రోడ్డు..
- హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌ను పట్టించు కోకుండా నిర్మాణ అనుమతులు..

-2లో



ఎంబరి ఆంజనేయులు.. బీజేపీ నేత మల్లంపేట్..

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు..



- రోడ్డు విస్తరణలో భాగంగా కరెంట్ స్తంభాలపై కార్మికులు పనిచేస్తుండగా అకస్మాత్తుగా షాక్..
- కరెంటు సరఫరా కావడంతో ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు.. పరిస్థితి ఆందోళనకరం..
- చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు.. పూర్తి పరిస్థితి తెలియాల్సి ఉంది..

-3 లో



## ఎడ్యుకేషన్ బాగుంటేనే దేశం బాగుంటది



హైదరాబాద్ పెన్ పవర్:ఎడ్యుకేషన్ బాగుంటేనే దేశంబాగుంటుంది..అభివృద్ధి చెందుతుందన్నారు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ. గోదావరిఖని ప్రశాంత్ నగర్ లోని జ్యోతి బాపులే బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పిల్లలు బాగా చదువుకుని ఉన్నత

-3 లో



100 ఫీట్ల రోడ్డుకు అడ్డంగా ప్రణీత్ అంటీలలో ప్రహరీగోడ నిర్మాణం..

# ఓల్డ్ హైదరాబాద్ రోడ్డుకు..!

# అడ్డంకులు తొలగించండి

## ప్రణీత్ అంటీల మీదుగా మల్లంపేట్‌కి ఉన్న 100 ఫీట్లరోడ్డు పునరుద్ధరించాలని హైడ్రాకు ఫిర్యాదు..

- ఫిర్యాదును పరిశీలించి 15 రోజుల్లో చర్యలు తీసుకోవాలని హెచ్ఎండిఏ ఆదేశాలు బేఖాతర్..
- హెచ్ఎండిఏ గత నవంబర్ 13న ఆదేశాలు జారీచేసినా..!నిజాంపేట్ కమిషనర్ నిర్లక్ష్యం..
- బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు గురువారం మరోసారి హైడ్రాకు ఫిర్యాదు..
- దూర భారాన్ని తగ్గించి రాకపోకలు యధావిధిగా కొనసాగించేలా చర్యలకు స్థానికుల డిమాండ్..
- హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లోనూ..! విలేజ్ మ్యాప్‌లో నూ ఉన్న 100 ఫీట్ల రోడ్డు భౌతికంగా మాయం..
- మాస్టర్ ప్లాన్‌లో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ బాచుపల్లి ప్రణీత్ ఆంటీల మీదుగా కత్వ చెరువు వరకు రోడ్డు..
- హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌ను పట్టించు కోకుండా నిర్మాణ అనుమతులు..




ఎంబరి ఆంజనేయులు.. బీజేపీ నేత మల్లంపేట్..



హెచ్ఎండిఏ ఆదేశాలని.. నిజాంపేట్ కమిషనర్ బేఖాతర్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 9:**దుండిగల్ గండిమైసమ్మ మండలం మల్లంపేట్ నుండి రెడ్డీస్ ల్యాబ్, ప్రణీత్ అంటీల మీదుగా బాచుపల్లి వరకు హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లోనూ..! మల్లంపేట్ విలేజ్ మ్యాప్‌లోనూ ఉన్న 100 ఫీట్ల "ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు"ను పునరుద్ధరించాలని..! నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌కి, హెచ్ఎండిఏ కమిషనర్ ఆదేశాలు జారీచేసి రెండు నెలలు కావస్తున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు ఆరోపించారు.. గురువారం మరోసారి హెచ్ఎండిఏకి ఫిర్యాదు చేసినట్లు ఓ‌ప్రకటనలో పేర్కొన్నారు.. ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు మూసివేయడం ద్వారా..! మల్లంపేట్ వాసులు విపరీతమైన ట్రాఫిక్ రద్దీకి గురవుతున్నారని ఆంజనేయులు అన్నారు.. 100 ఫీట్ల రోడ్డు స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలపై తక్షణమే చర్యలు తీసుకొని రోడ్డుని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.. గత నాలుగు సంవత్సరాలుగా శంబిపూర్ నుంచి మల్లంపేట బాచుపల్లి సర్కిల్ వరకు వచ్చే ప్రస్తుత రోడ్డు చిన్నది కావడంతో, విపరీతమైన ట్రాఫిక్ జామ్ అవుతుందని..! దీంతో గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అవుతున్న దృష్ట్యా..! హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లో చూపించిన విధంగా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ బాచుపల్లి ప్రణీత్ ఆంటీల మీదుగా కత్వ చెరువు ఔటర్ రింగ్ రోడ్డు వరకు 100 ఫీట్ల రోడ్డు మాస్టర్ ప్లాన్‌లో ఉన్న సర్వే నెంబర్ 83, 54, 56, 41, 170/4, 170 అదేవిధంగా మల్లంపేట, బాచుపల్లి విలేజ్ రెవెన్యూ ప్రకారం సర్వే నెంబర్ 170, 170/1, 39, 40, 38, 37, 36, 54, 56 ఓల్డ్ హైదరాబాద్ బాట రోడ్డు ఉండేదని..! కానీ ప్రస్తుతం బాచుపల్లి రెడ్డి ల్యాబ్స్ నుంచి మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు వరకు రోడ్డు ఏర్పాటు చేయడానికి ముఖ్యంగా ప్రణీత అంటీల వెంచర్ నిర్వాహకులు..! రోడ్డుకి అడ్డంగా ప్రహరీ గోడ నిర్మించారని..! మల్లంపేట్ ప్రజలకి ఇబ్బందిగా తయారైందని ఆరోపించారు.. అదేవిధంగా మల్లంపేట వైపు కొంత నిర్మాణాలు, ప్లాట్లు వెంచర్ వేయడం జరిగిందని, ప్రస్తుతం దుండిగల్ మండలం ఎక్కువ మొత్తంలో నిర్మాణాలు జరగడం వల్ల ఉద్యోగులు, వ్యాపార నిర్వాహకులు, ప్రజలు నిత్యం మాదాపూర్ కూకట్పల్లి, నిజాంపేట్ తదితర ప్రాంతాలకు వెళ్లడానికి మల్లంపేట రోడ్డు 40 ఫీట్ల రోడ్డు చిన్నదిగా ఉందని అన్నారు..



By Regd. Post with Ack. Due

HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
Swarnajayanthi Complex, Ameerpet, Hyderabad -500082.

Medchal Zone (Planning)

Lr.No.2967/MED/PLG/HMDA/2024 Date:13.11.2024

To,
The Commissioner,
Nizampet Municipal Corporation,
Medchal - Malkajgiri District – 500090.

Sir,

Sub: HMDA – Planning – Medchal –Representation of Sri.E.Anjaneyulu & others request to take action on unauthorized/illegal constructions on Master Plan road from Mallampet to Reddy's Lab & Praneeth Antila Bachupally – Instructions to take necessary action and report compliance - Reg.

Ref: 1. Representation received from Sri.E.Anjaneyulu & others, dt:23.09.2024.
2. Lr.No.1803/Policy/PLG/HMDA/2020, dt.19.03.2020.

******

With reference to the subject 1st cited, this office has received a representation from Sri.E.Anjaneyulu & others request to take action on unauthorized/illegal constructions on Master Plan road from Mallampet to Reddy's Lab & Praneeth Antila Bachupally has been examined.

In this regard, you are informed to examine the complaint (enclosed) and take action on the unauthorized constructions if any, as per powers delegated to you vide reference 2nd cited and as per the provisions of Municipal Act 2019 by following due procedure within 15 days from the receipt of this letter and report compliance to this office.

Encl: A/a

Yours faithfully,
Sd/-
For Metropolitan Commissioner,
Director – I, Planning, HMDA

Copy To:
Sri.E.Anjaneyulu & others,
R/o. 3-100, Gajula Basti,
Mallampet, Bachupally,
K.V.Ranga Reddy - 500090.


//t.c.f.b.o//


Administrative Officer (SJ),
Medchal Zone, Planning, HMDA

సమస్యను పరిశీలించి 15 రోజుల్లో చర్యలు చేపట్టాలని హెచ్ఎండిఏ ఆదేశాలు..

పెరుగుతున్న జనాభాతో ఓవైపు వాహనాల రద్దీ..! మరోవైపు దూర భారం పెరగటంతో మల్లంపేట్ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ప్రణీత్ అంటీల వెంచర్‌లో 100 ఫీట్ల "ఓల్డ్ హైదరాబాద్ రోడ్డుకి" అడ్డంకిగా మారిన పలు అక్రమ కట్టడాలని తొలగించాలని..! 2024 నవంబర్ 13న హెచ్ఎండిఏ కమిషనర్ నుండి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కి లేఖ రాసినప్పటికీ.. కమిషనర్ నిర్లక్ష్యం వహిస్తూ..! రెండు నెలలుగా చర్యలకు జాప్యం చేయడంపై బీజేపీ నేత ఎంబరి ఆంజనేయులు గురువారం మరోసారి హెచ్ఎండిఏలో ఫిర్యాదు చేశారు.. తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంజనేయులు కోరారు.. మల్లంపేట్‌లో కొత్తగా ఔటర్ రింగ్‌రోడ్డు ఎగ్జిట్ ఏర్పడినందున బాచుపల్లి నుండి రింగ్‌రోడ్డు వరకు వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ పెరిగిందని అన్నారు.. ఇప్పటికైనా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించి, హెచ్ఎండిఏ ఆదేశానుసారం 100 ఫీట్ల రోడ్డుకు ఉన్న అడ్డంకులను తొలగించాలని డిమాండ్ చేశారు..










# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు..

- రోడ్డు విస్తరణలో భాగంగా కరెంట్ స్తంభాలపై కార్మికులు పనిచేస్తుండగా అకస్మాత్తుగా షాక్..
- కరెంటు సరఫరా కావడంతో ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు.. పరిస్థితి ఆందోళనకరం..
- చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు.. పూర్తి పరిస్థితి తెలియాల్సి ఉంది..






**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జనవరి 9:** రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా.. విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా..! కరెంటు స్తంభంపై వైర్‌లు లాగే క్రమంలో అకస్మాత్తుగా విద్యుత్ సరఫరాతో ఇద్దరు విద్యుత్ కార్మికులకు కరెంట్ షాక్ కొట్టి, దన్ను, అనిల్ అనే కారికులు తీవ్ర గాయాల పాలయ్యారు.. పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు ఆరోపించారు.. గాజుల రామారంలో ఈ విద్యుత్ ప్రమాదం చోటు చేసుకుంది.. గాజుల రామారం చౌరస్తా లో రోడ్డు విస్తరణ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కరెంటు స్తంభాల స్థానంలో కొత్తవి వేసి వైర్లు వేస్తున్నారు. ఇందుకోసం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎల్, సి తీసుకున్నారని.( కరెంటు నిలిపివేత). అయినా ఉషా ముల్లపూడి సబ్ స్టేషన్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఆన్ చేయడంతో అకస్మాత్తుగా కరెంట్ సరఫరాకి పోల్ పైన వైర్లు లాగుతున్న ఇద్దరు కార్మికులు విద్యుత్ షాక్‌తో కరెంటు స్తంభం పైనుండి క్రింద పడగా తీవ్ర గాయాలు అయ్యాయి, దీంతో వారిద్దరిని ఆసుపత్రికి తరలించారు.. స్థానిక ఏఈ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేశారు..కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా, జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చెయిస్తున్నారని స్థానికులు ఆరోపించారు..

---

## సికింద్రాబాద్ - చర్లపల్లి రైల్వే టెర్మినల్..10 నిమిషాలకో బస్సు

- మొదటి పేజి తరువాయి

సర్వీసులు అందుబాటులో ఉండన్నాయి.

సికింద్రాబాద్ బ్లూ సీ హొటల్ నుంచి చెర్లపల్లి రైల్వే టెర్మినల్ ఫ్లాట్ ఫారమ్ 1 వరకు ప్రతి రోజు తెల్లవారుజామున 4.30 గంటల నుండి రాత్రి 11.30 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకోసారి హబ్సిగూడ, నాచారం , మల్లాపూర్ మీదుగా ఆర్టీసీ బస్సు అందుబాటులో ఉండనుంది. చెర్లపల్లి రైల్వే టెర్మినల్ ఫ్లాట్ ఫారమ్ నెం. 9 నుంచి బోరబండ వరకు చెంగిచెర్ల, ఉప్పల్, రామంతపూర్ నుంచి ప్రతి 40 నిమిషాలకోసారి ఆర్టీసీ బస్సులు ఆపరేట్ చేస్తున్న ట్లు అధికారులు తెలిపారు.

ఈ రెగ్యులర్ ఆపరేషన్‌తో పాటు, ఉప్పల్ ఎక్స్ రోడ్ నుంచి చెర్లపల్లి రైల్వే టెర్మినల్ ఫ్లాట్ ఫారమ్ నెం.9 వరకు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు బయలుదేరే .. వచ్చే సమయానికి అదనపు బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట





**హైదరాబాద్ పెన్ పవర్:**కుటుంబ గొడవలతో సినీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ వార్తల్లో ప్రముఖంగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ గొడవలను కవరేజ్ చేసేందుకు హైదరాబాద్ లోని జల్ పల్లిలో ఉన్న మోహన్ బాబు ఇంటికి మీడియా ప్రతినిధులు వెళ్లినప్పుడు... ఒక రిపోర్టర్ పై మోహన్ బాబు మైక్ తో దాడి చేశారు. ఈ దాడిలో సదరు రిపోర్టర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదయింది.

ఈ కేసుకు సంబంధించి మోహన్ బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దీంతో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు మూడు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. అప్పటి వరకు మోహన్ బాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టులో మోహన్ బాబుకు స్వల్ప ఊరట లభించినట్టయింది. మరోవైపు, వాదనల సందర్భంగా మోహన్ బాబు తరపున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపిస్తూ... కుమారుడితో గొడవ నేపథ్యంలో దాడి ఘటన జరిగిందని చెప్పారు. కావాలని ఆ పని మోహన్ బాబు చేయలేదని తెలిపారు. జరిగిన దానికి సదరు జర్నలిస్టుకు మోహన్ బాబు బహిరంగంగా క్షమాపణలు చెప్పారని... పరిహారం చెల్లించేందుకు కూడా ఆయన సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మోహన్ బాబు ఇంటి ఆవరణలో మీడియా ప్రతినిధులు ట్రెస్ పాస్ చేశారని తెలిపారు. దీనికి సమాధానంగా సుప్రీంకోర్టు స్పందిస్తూ... ఇంట్లోకి వచ్చినంత మాత్రాన జర్నలిస్టుపై దాడి చేస్తారా? అని ప్రశ్నించింది.


## ఎడ్యుకేషన్ బాగుంటేనే దేశం బాగుంటది

- మొదటి పేజి తరువాయి

శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. తరగతీ గదులు,వాష్ రూమ్స్, భోజన శాల పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు ఎంపీ వంశీకృష్ణ. వాష్ రూమ్స్ నీటిగా లేకపోవడం తో స్కూల్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. చదువుతో పాటు భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల జీవితం బాగుండాలని పిల్లల తల్లితండ్రులు ప్రభుత్వం పై ఎంతో నమ్మకం ఉండి..హాస్టల్స్ లో జాయిన్ చేస్తారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి. ఫుడ్ పాయిజన్ కేసులు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. స్కూల్లో కొన్ని సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకు రావడంతో .. ఎంపి ల్యాడ్స్ నుంచి తన సహాయ సహకారాలు అందించి సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారర.

## జీడిమెట్లలో ర్యాపిడో డ్రైవర్‌ది హత్యా? ఆత్మహత్యనా?



**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అయోధ్య నగర్ లో ర్యాపిడో డ్రైవర్ అనుమానస్పదంగా మృతి చెందాడు. కడప జిల్లాకు చెందిన శివకుమార్ రెడ్డి(26) హైదరాబాద్ లో ర్యాపిడో డ్రైవర్ గా పనిచేస్తూ అయోధ్య నగర్ లో మరో వ్యక్తితో కలిసి అద్దెకు ఉంటున్నాడు. జనవరి 9న ఉదయం ఎంత సేపటికి డోర్ తెరవక పోవడంతో,అనుమానం వచ్చిన ఇంటి యజమాని, చుట్టూ పక్కల వారు తలుపులు తొలగించి చూడగా చేతులు కాళ్ళు,నోరు కట్టేసి,ఫ్యాన్ కు ఉరి తాడుతో వేలాడుతూ ఉండటం చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు, క్లూస్ టీమ్ పరిశీలించారు. యువకుడిని అర్థరాత్రి సమయంలో హత్య చేసి,ఆత్మహత్య గా చిత్రీకరించడం కోసం ప్రయత్నం చేసినట్లు ఉందని అనుమానం వ్యక్తం చేశారు పోలీసులు. కేసు నమోదు చేసుకున్న పోలీసులుగదిలో ఉండే మరో వ్యక్తి ఈ హత్య చేసినట్లుగా అనుమానిస్తున్నారు. హత్యకు గల కారణాలపై ఆరాదీస్తున్నారు.

## ఇండియా కూటమి ఇంకెందుకు? రద్దు చేయండి: ఒమర్ అబ్దుల్లా



**హైదరాబాద్ పెన్ పవర్:** “ఇండియా కూటమిగా ఏర్పడి ఇంతకాలమైనా నాయకత్వంపై స్పష్టత లేదు.. కూటమి అజెండా ఏంటనేది ఎవరికీ తెలియదు.. అసలు ఇండియా కూటమి ఉనికిలో ఉందా లేదా అనేది కూడా తెలియట్లేదు. మరి ఇంకెందుకు ఈ కూటమి? కేవలం పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడిగా ఫైట్ చేయడానికే అయితే ఆ అవసరం తీరిపోయింది కాబట్టి ఇండియా కూటమిని రద్దు చేయాలి” అంటూ జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు.పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిపై పోరాడేందుకు ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఏర్పాటు చేసిన కూటమే ‘ఇండియా బ్లాక్’.. కూటమి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు దానికి నాయకత్వం వహించేది ఎవరనే దానిపై ఏ పార్టీకీ స్పష్టత లేదు. లోక్ సభ ఎన్నికల వరకే పొత్తు పెట్టుకుంటామని, అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగానే పోటీ చేస్తామని గతంలో తృణమూల్ చీఫ్ మమతాబెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు లేకుండా ఆప్ సొంతంగా పోటీ చేస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్,

ఆప్ నేతలు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్, ఆప్ ల మధ్య తీవ్ర విభేదాలు పొడసూపాయి. ఈ క్రమంలోనే ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతిస్తున్నట్లు ఇండియా కూటమిలోని సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, టీఎంసీ చీఫ్ మమతాబెనర్జీ ప్రకటించారు. తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి, ఎన్సీపీ లీడర్ ఒమర్ అబ్దుల్లా స్పందించారు. ఢిల్లీ ఎన్నికలతో తమకు సంబంధం లేదంటూనే ఇండియా కూటమిని రద్దు చేయాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఇలా కూడా మోసం చేస్తారా? .. పెళ్లి వేదికల పేరుతో 17 జంటలను మోసం చేసిన భారత సంతతి మహిళ




**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకే రోజు ఒకే కళ్యాణ మండపాన్ని ఏకంగా 17 జంటల వివాహాలకు బుక్ చేసింది ఓ కిలాడీ లేడీ. వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో సొమ్ము కూడా వసూలు చేసింది. అంతా సిద్ధం.. పెళ్లి చేసుకోవడమే తరువాయి... అని భావించి కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్న జంటలకు దిమ్మ తిరిగే షాక్ తగిలింది. వేదిక నిర్మానుష్యంగా ఉండడమే కాకుండా కనీసం విద్యుత్, నీటి సౌకర్యాలు కూడా లేవని తెలిసి అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. అనూహ్య పరిణామంతో జంటల పెళ్లిళ్లు కూడా రద్దయ్యాయి. ప్రిలిన్ మోహన్‌లాల్ అనే భారత సంతతి మహిళ దక్షిణాఫ్రికాలో ఈ ఘరానా మోసాలకు పాల్పడినట్లు తేలింది. ఆమెకు ఏమాత్రం సంబంధం లేని ఒక ఫంక్షన్ హాల్ పేరు చెప్పి ఈ మోసాలకు పాల్పడినట్టు నిర్ధారణ అయింది.తమకు ఎదురైన ఈ అవమానకర ఘటన విషయంలో తీవ్ర ఆగ్రహానికి గురైన ఓ జంట నిందిత మహిళ ప్రిలిన్ మోహన్‌లాల్ జాడను గుర్తించాలంటూ గతేడాది డిసెంబర్‌లో ప్రైవేటు భద్రతా సంస్థ ‘రియాక్షన్ యూనిట్ సౌతాఫ్రికా’ను (ఆర్‌యూఎస్‌ఏ) ఆశ్రయించింది. దీంతో, ప్రిలిన్ భండారం మొత్తం బయటపడింది. నిందితురాలిని ఇదివరకే గుర్తించినప్పటికీ మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టిన తర్వాత ఫేస్‌బుక్ వేదికగా వివరాలు ఆర్‌యూఎస్‌ఏ అధికారులు వెల్లడించారు. ప్రిలిన్ మోహన్‌లాల్ వయసు 53 సంవత్సరాలని, ఆమె ఒక బహిష్కృత న్యాయవాది అని, మోసాలకు పాల్పడిన ట్రాక్ రికార్డు ఆమెకు ఉందని చెప్పారు. కాగా, తాను ఎలాంటి మోసాలకు పాల్పడలేదని ప్రిలిన్ మోహన్‌లాల్ చెబుతోంది. వ్యాపారపరంగా తాను సంక్లిష్టమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, వివాహాలు రద్దు చేసుకున్న జంటలకు తిరిగి డబ్బులు చెల్లించడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. డబ్బులు పూర్తి వాపసు చేస్తానంటూ అన్ని జంటలకు లేఖలు రాశానని ఆమె అంటోంది. అక్టోబర్‌లో డబ్బులు చెల్లించాల్సి ఉన్నా సకాలంలో చెల్లించలేకపోయానని ఆమె పేర్కొంది. మొత్తం తొమ్మిది జంటల నుంచి 60,000 రాండ్స్ తీసుకున్నట్టు చెప్పారని స్థానిక మీడియా పేర్కొంది.

# ఏసీబీ ప్రశ్నలతో కేటీఆర్ ఉక్కిరిబిక్కిరి .!




**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ ఏసీబీ విచారణ కొనసాగుతోంది. జనవరి 9న ఉదయం 10.30 నుంచి అధికారులు కేటీఆర్ ను విచారిస్తున్నారు. కేటీఆర్ వెంట సీనియర్ లాయర్ రామచంద్రారావు ఉన్నారు. లైబ్రరీ రూం నుంచి విచారణను పరిశీలిస్తున్నారు. దాదాపు 6 గంటలుగా విచారణ జరుగుతోంది. మధ్యాహ్నం 1.30 గంటలకు అరంగట పాటు లంచ్ బ్రక్ ఇచ్చారు. తర్వాత ఇంటరాగేషన్ స్టార్ట్ చేశారు అధికారులు.

కేటీఆర్ ను ఏసీబీ అధికారులు జేడీ రితిరాజ్, ఏఎస్పీ శివరాం శర్మ, డీఎస్పీ మాజీద్ ఖాన్ కేటీఆర్ పై వరుసగా ప్రశ్నలు వేస్తున్నారు. దాదాపు 35 ప్రశ్నలు సంధించే అవకాశం ఉందని తెలుస్తోంది. అనుమతుల్లేకుండా హెచ్ఎండీఏ నిధుల మళ్లింపు, ఈ రేస్ నిర్వహణకు కారణాలపై ఏసీబీ అధికారులు ఫోకస్ చేస్తున్నారు. మరో వైపు జనవరి 8న 9 గంటల పాటు విచారించిన ఐఏస్ అధికారి అర్వింద్ ను ఇవాళ కూడా ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

### కేటీఆర్ కు ఏసీబీ ప్రశ్నలు.?

- ♦అసలు హైదరాబాద్లో ఈ ఫార్ములా రేస్ ప్రతిపాదన ఎవరిది. ఎవరు ఆమోదించారు
- ♦ హైదరాబాద్ లోనే ఈ రేస్ ఎందుకు నిర్వహించాలనుకున్నారు
- ♦ఈ రేస్ నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి ఏమైనా ఆదాయం వచ్చిందా?
- ♦ఎఫ్ఈవో కంపెనీకి ఈ రేస్ బాధ్యతలు ఎందుకు అప్పగించారు
- ♦నిబంధనలు ఉల్లంఘించి రూ.55 కోట్లు నగదును ఎందుకు బదిలీ చేశారు
- ♦ఆర్బీఐ గైడ్ లైన్స్ కు విరుద్ధంగా ఎందుకు నగదు బదిలీ చేశారు
- ♦రూల్స్ బ్రేక్ చేసి నగదును బదిలీ చేయాల్సిన అవసరం ఏముంది?
- ♦ఆర్థిక శాఖ అనుమతి అవసరం లేదనుకున్నారా?
- ♦కేబినెట్ ఆమోదం లేకుండానే ఎందుకు నగదు బదిలీ చేశారు
- ♦నగదు బదిలీ చేస్తే ఇబ్బందులు వస్తాయని అధికారులు మిమ్మల్ని హెచ్చరించారా.?
- ♦బదిలీ చేసిన రూ.55 కోట్లు తిరిగి హెచ్ఎండీఏ ఖాతాకు చేరాయా?
- ♦ఎఫ్ఈవో సంస్థ ఈ రేస్ నుంచి ఎందుకు తప్పుకుంది.?
- ♦ఎఫ్ఈవో సంస్థ మీకు ఎలక్టోరల్ బాండ్స్ ఎందుకు ఇచ్చింది.?
- ♦కంపెనీ నుంచి మీకేమైనా లావాదేవీలు ఉన్నాయా?
- ♦మీరు బదిలీ చేయమంటేనే నగదు బదిలీ చేశానని అరవింద్ చెప్పారు.. దీనికి మీ సమాధానం ఏంటి.?

# పాలసీ దారులు చేస్తున్న తప్పిదాలతో.. ఇన్సూరెన్స్ కంపెనీల వద్ద రూ.22 వేల కోట్ల క్లెయిమ్ చేయని ఫండ్

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రస్తుతం ఉన్న బిజీ ప్రపంచంలో జీవిత బీమా అనేది తప్పని సరి అయ్యింది. ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందో ఎవరూ ఊహించలేని పరిస్థితి. అందుకే కుటుంబ పెద్దకు ఏదైనా జరిగినా తనను నమ్ముకొని ఉన్న కుటుంబ సభ్యులకు అండగా ఉండేందుకు అందరూ టర్మ్ ఇన్సూరెన్స్ (వార్షిక బీమా), లైఫ్ ఇన్సూరెన్సు (జీవిత బీమా)లు తీసుకుంటుంటారు. అయితే పాలసీ తీసుకునే సమయంలో అవగాహన లోపంతో చేసే చిన్న పొరపాట్ల వలన ఆ కుంటుంబానికి రావాల్సిన మొత్తం కొన్ని సార్లు రాకుండా పోతుంది. మెచ్యూరిటీ అయినా కూడా నామినీ విషయంలో చేసిన పొరపాట్ల కారణంగా ఆ మొత్తం సెటిల్ మెంట్ కాకపోవడంతో కంపెనీల అకౌంట్లలోనే ఉండిపోతుంది.

లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల వద్ద 2024 ఆర్థిక సంవత్సరం రూ.22,237 కోట్ల అన్ క్లైమ్ డ్ ఎమౌంట్ ఉందని IRDAI (Insurance Regulatory and Development Authority of India%) నివేదిక ద్వారా తెలుస్తోంది. అదే ఆర్థిక సంవత్సరం జూన్ నుంచి నవంబర్ వరకు అంటే దాదాపు ఆరె నెలల స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆ మొత్తాన్ని రూ. 1,018 కోట్ల రూపాయలకు తగ్గించారట. అంటే సగానికి పైగా సెటిల్ మెంట్ చేయించినట్లు నివేదిక ఆధారంగా తెలుస్తుంది. ఇంత మొత్తం జీవితా బీమా కంపెనీల వద్ద మిగిలి పోవడానికి కారణం .. బీమా చేసుకునే సమయంలో నామినీ ఎంపికలో పొరపాట్లు చేయడమే. కుటుంబ సంభ్యులు కాకుండా ఇతర బయటి వ్యక్తులను నామినీలుగా చేర్చినపుడు క్లైమ్ చేసుకునే సమయానికి చట్టపరమైన సమస్యలు తలెత్తుతున్నాయట. దీంతో పాలసీదారుడు పొరపాటున చనిపోయినా లేదంటే మెచ్యూరిటీ అయినప్పటికీ రావాల్సిన మొత్తం కుటుంబానికి రాకుండా కంపెనీల ఖాతాలోనే ఉండిపోతుంది. నామినీలుగా కుటుంబ సభ్యులు కాకుండా ఇతర వ్యక్తులను చేర్చినపుడు ఇలాంటి సమస్యలు వస్తున్నాయి.

ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఏ చేయాలి:




పాలసీ దారుడు కాంటాక్ట్ నంబర్, అడ్రస్ తదితర డీటైల్స్ అప్ డేట్ చేసుకోవాలి
పాలసీ తీసుకునే వ్యక్తి కేవైసీ సరిగ్గా అయిందో లేదో చెక్ చేసుకోవాలి
నామినీ వివరాలు సరైనవో లేదో సరిచూసుకోవాలి
కుటుంబ సభ్యులనే నామినీలుగా చేర్చుకోవడం తప్పనిసరి
పాలసీ చేసిన తర్వాత కుటుంబ సభ్యులకు తప్పకుండా తెలియజేయాలి

**ఏజెంట్లతో కాంటాక్ట్ లో ఉండాలి**

కొన్ని సందర్భాలలో నామినీకి సంబంధించి అడ్రెస్ దొరక్కపోవడం, అందుబాటులో లేకపోవడంతో ఫండ్ వారికి ఇవ్వడానికి వీలు కుదరడం లేదని కంపెనీలు చెబుతున్నాయి. ఎందుకంటే వారి అడ్రస్ మారి పోవడం, కుటుంబ పరిస్థితులలో ఏవైనా మార్పులు రావడం తదితర కారణాల వలన ఇల్లు, ఊరు మారడం చేస్తుంటారు. ఇలాంటి పరిస్థితులలో సదరు కంపెనీకి వివరాలు ఇవ్వడం, కేవైసీ మార్చుకోవడం, ఏజెంట్లతో కాంటాక్ట్ లో ఉండటం వలన ఈ సమస్యను అధిగమించవచ్చు.

**కంపెనీలు కూడా చొరవ తీసుకోవాలి:**

పాలసీ దారుల ఫండ్ ను సెటిల్ మెంట్ చేయడంలో కంపెనీలు కూడా చొరవ తీసుకోవాల్సి ఉంటుందని ఐఆర్డీఏఐ చెబుతోంది. నామినీలకు అవగాహన లేకపోవడంతో వాళ్లు క్లైమ్ చేసుకోకపోవచ్చు. అలాంటప్పుడు ఏజెంట్ల ద్వారా వారితో టచ్ లో ఉండి, పాలసీ వివరాలు, సెటిల్ మెంట్ వివరాలు ఎప్పటికప్పుడు ఆ కుటుంబానికి అందించడం అవసరం.

నామినీలుగా ఇతరులను చేర్చితే సెటిల్ మెంట్ చేయడం కుదరదా?

పాలసీ దారుడు కుటుంబ సభ్యులు కాకుండా ఇతరులను నామినీలుగా చేర్చినప్పుడు మెచ్యూరిటీ తర్వాత ఫండ్ సెటిల్ చేయవచ్చు. కానీ కచ్చితంగా ఆ ఫండ్ ను కుటుంబ సభ్యులకు, వారసులకు అందిచాల్సి ఉంటుంది. నామినీ ఆ మొత్తాన్ని తీసుకునే హక్కు ఉండదు. ఉదాహరణకు ఒక వ్యక్తి తన భార్య లేదా వారసులు కాకుండా తన గర్ల్ ఫ్రెండ్ ను నామినీగా చేర్చాడనుకుంటే.. మెచ్యూరిటీ పూర్తయ్యే నాటికి ఆ గర్ల్ ఫ్రెండ్ కు సెటిల్ మెంట్ చేస్తాయి కంపెనీలు. కానీ పాలసీదారుడి వారసులకు ఇవ్వడానికి అంగీకరిస్తేనే లేదంటే కంపెనీ దగ్గరే ఉండిపోతుంది ఆ మొత్తం.

అదేవిధంగా కుటుంబంతో సంబంధంలేని నామినీ ఉన్నపుడు చట్ట పరంగా వారసులు కోర్టులో సవాల్ చేసే హక్కు ఉంటుంది. అందువలన ముందుగానే పాలసీ దారుడు కుటుంబ సభ్యులను మాత్రమే నామినీలుగా చేర్చడం ఉత్తమం. అలా చేయకపోవడం, నామినీలకు ఆ పాలసీపై అవగాహన లేకపోవడం లేదంటే పాలసీ చేసినట్లు కుటుంబానికి చెప్పకపోవడం తదితర సమస్యలతో కంపెనీల దగ్గర అన్ క్లైమ్ డ్ ఎమౌంట్ మిగిలిపోతుంది.

నాన్ బెనిఫీషియల్ నామినీ (కుటుంబానికి సంబంధంలేని) అపాయింట్ అయితే.. వారసులు ఆ ఫండ్ కు హక్కుదారులు అవుతారని ఎడిల్ వైస్ సంస్థ చెబుతోంది. అదే విధంగా ఇలాంటి సమస్యలు రాకూడదంటే వెంటనే కుటుంబ సభ్యులను నామినీలుగా మార్చుకోవాలని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ (%ా×జ%) సూచిస్తుంది.

# ముగిసిన ఫస్ట్ డే విచారణ.. ఏసీబీ ఆఫీస్ నుంచి బయటకు వచ్చిన కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా ఈ రేసు కేసులో తొలి రోజు కేటీఆర్ విచారణ ముగిసింది. ఏడు గంటల విచారణ తర్వాత.. 2025, జనవరి 9వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో.. ఏసీబీ ఆఫీస్ నుంచి బయటకు వచ్చారు కేటీఆర్. విచారణ తర్వాత బయటకు వచ్చిన కేటీఆర్.. విచారణపై కామెంట్స్ చేశారు.ఉన్న నాలుగు, ఐదు ప్రశ్నలనే తిప్పి తిప్పి 40 సార్లు అడిగారంటూ సెటైర్లు వేశారు. మళ్లీ ఎప్పుడు పిలుస్తారో తెలియదు అని.. ఎప్పుడు పిలిచినా మళ్లీ వస్తానంటూ మీడియా ఎదుట స్పష్టం చేశారు కేటీఆర్.

**ఏడు గంటలు విచారణ**

జనవరి 9న ఉదయం10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కేటీఆర్ ను ఏసీబీ విచారించింది. కేటీఆర్ వెంట సీనియర్ లాయర్ రామచంద్రారావు ఉన్నారు. లైబ్రరీ రూం నుంచి విచారణను పరిశీలించారు.




మధ్యాహ్నం 1.30 గంటలకు అరంగట పాటు లంచ్ బ్రేక్ ఇచ్చారు. దాదాపు 7 గంటలు ఏసీబీ అధికారులు కేటీఆర్ ను విచారించారు. విచారణలో కేటీఆర్ స్టేట్ మెంట్ ను రికార్డ్ చేశారు అధికారులు.

కేటీఆర్ ను ఏసీబీ అధికారులు జేడీ రితిరాజ్, ఏఎస్పీ శివరాం శర్మ, డీఎస్పీ మాజీద్ ఖాన్ కేటీఆర్ పై వరుసగా ప్రశ్నలు వేశారు. దాదాపు 35 ప్రశ్నలు సంధించారని తెలిసింది. అనుమతుల్లేకుండా హెచ్ఎండీఏ నిధుల మళ్లింపు, ఈ రేస్ నిర్వహణకు కారణాలపై ఏసీబీ అధికారులు ఫోకస్ చేస్తున్నారు.

## తిరుపతి తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేసియా ప్రకటించిన ఏపీ సర్కార్

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ మృతుల కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేసియా అందించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటన చేశారు.

గురువారం ఉదయం తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తొక్కిసలాట ఘటన క్షతగాత్రులను ఆయన పరామర్శించారు. అనంతరం నష్టపరిహారాన్ని ప్రకటించారు. తొక్కిసలాటలో ఆరుగురు చనిపోవడం తన మనసును తీవ్రంగా కలచివేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు.కాగా, హోంమంత్రి అనిత, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కూడా రుయా హాస్పిటల్‌కు చేరుకున్నారు. బాధితులను పరామర్శిస్తున్నారు. మరికొద్ది సేపట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా హాస్పిటల్‌కు చేరుకొని బాధితులను పరామర్శించనున్నారు. రుయాతో పాటు స్విమ్స్ హాస్పిటల్‌లో కూడా క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. ఇదిలావుంచితే, ఈ విషాదం నేపథ్యంలో సీఎం చంద్రబాబు సహా పలువురు మంత్రులు తమ కార్యక్రమాలను వాయిదా వేసుకున్నారు.

## శ్రీవారి వైకుంఠ దర్శనం కౌంటర్ల మూసివేత.. మళ్లీ ఎప్పుడంటే..!

**మూడు రోజులకు 1.20 లక్షల టికెట్ల జారీ**

**13 వతేదీ నుంచి రోజుకు 40 వేల టికెట్లు**

**ఏ రోజుకు ఆరోజే ఇవ్వనున్నట్లు టీటీడీ వెల్లడి**



**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమల శ్రీవారి వైకుంఠ దర్శనం టికెట్ కౌంటర్లు మూతపడ్డాయి. గురువారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు టికెట్లు జారీ చేసిన టీటీడీ సిబ్బంది.. మొత్తం 1.20 లక్షల టికెట్లను భక్తులకు జారీ చేశారు. ముందుగా నిర్ణయించిన కోటా పూర్తికావడంతో కౌంటర్లు క్లోజ్ చేశారు. ఈ నెల 13న తిరిగి వైకుంఠ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. రోజూ 40 వేల టికెట్ల చొప్పున ఏరోజుకు ఆరోజు తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద వైకుంఠ దర్శన టికెట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో వైకుంఠ దర్శన టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే శ్రీవారి దర్శనానికి అనుమతించనున్నట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ మూడు రోజులకు స్వామి వారి దర్శన టోకెన్లను 1.20 లక్షల భక్తులకు జారీ చేశామని పేర్కొంది. ఈ నెల 18వ తేదీ వరకు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులను అనుమతిస్తామని తెలిపింది. 12వ తేదీ వరకు దర్శన టోకెన్లను ఇప్పటికే జారీ చేశామని, 13వ తేదీ నుంచి ఏరోజుకు ఆరోజు టోకెన్లు జారీ చేస్తామని వివరించింది. కాగా, వైకుంఠ దర్శన టోకెన్ల కోసం బుధవారం రాత్రి తిరుపతిలో తొక్కిసలాట జరగగా ఆరుగురు భక్తులు చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషాదం తర్వాత భద్రతా సిబ్బందితో పరిస్థితిని చక్కదిద్దిన టీటీడీ.. గురువారం ఉదయం టోకెన్లను జారీ చేసింది.

## కేసీఆర్ మిస్సింగ్ ప్రకటనల కలకలం

**హైదరాబాద్ పెన్ పవర్::** బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ బీజేపీ భారీ షాకిచ్చింది. ఏకంగా మాజీ సీఎం కేసీఆర్ కనిపించడం లేదంటూ, ఓ పోస్టర్ ను రిలీజ్ చేసిన బీజేపీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తెలంగాణ ఎన్నికల అనంతరం మాజీ మంత్రి కేసీఆర్ పార్టీ వ్యవహారాలు చూస్తున్నట్లుగా భావించవచ్చు. కానీ ఒక్కసారి మాత్రమే అసెంబ్లీ వైపుకు వచ్చిన కేసీఆర్, మరలా అటువైపు కూడ రాలేదు. అసెంబ్లీ సమావేశాల సమయంలో మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాలకు వస్తారని అందరూ భావించారు కానీ అలా జరగలేదు. అలాగే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాపం తెలిపేందుకు స్పీకర్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అందుకు కూడ కేసీఆర్ గైర్హాజరయ్యారు. ముందుగా బీఆర్ఎస్ నేతలు మాత్రం ఆరోజు తప్పక వస్తారని కూడ భావించారు. కానీ కేసీఆర్ రాకపోవడంతో, పార్టీ నేతలు కూడ షాక్ కు గురయ్యారట. ఎన్నికల సమయం నుండి కేసీఆర్ కంటే కేటీఆర్ స్పీడ్ పెంచి పార్టీ వ్యవహారాలు చూస్తున్నారు. అంతలోనే ఎమ్మెల్సీ కవితకు కూడ బెయిల్ రావడంతో వీరిద్దరూ, జిల్లాల పర్యటనలు కూడ సాగిస్తున్నారు. తాజాగా ఫార్ములా ఈ కార్ రేస్ కు సంబంధించి కేటీఆర్ పై కేసు కూడ నమోదైంది. ప్రస్తుతం ఈ విషయం న్యాయస్థానం వరకు వెళ్ళింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కేసీఆర్ బయటకు వస్తారని అందరూ భావించారు. అంతేకాదు పలుమార్లు కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి కూడ పలుమార్లు బహిరంగ సభ వేదికల ద్వార కోరారు. తమ ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని కూడ సీఎం కోరారు. వాటికి కేసీఆర్ నుండి ఎటువంటి స్పందన కనిపించకపోగా, కేటీఆర్ మై హూనా అంటూ స్పందించారు. తాజాగా ఇదే విషయంపై బీజేపీ ఓ ట్వీట్ చేసింది.పదేళ్లు అధికారం అనుభవించిన మాజీ సీఎం కేసీఆర్ కనుబడుట లేదని, ఆయన హోదా ప్రతిపక్ష నేత అంటూ పోస్టర్ ను బీజేపీ విడుదల చేసింది. తెలంగాణను పదేళ్లు దోచుకొని, ప్రజలు ఓడిస్తే ప్రతిపక్షంలో కూడ కూర్చోకుండ కాంగ్రెస్ ను ప్రశ్నించకుండ ఉన్నట్లు పోస్టర్ లో ప్రచురించారు. బీజేపీ సోషల్ మీడియా ద్వార విడుదలైన ఈ పోస్టర్ ఇప్పుడు వైరల్ గా మారింది. మరి దీనికి బీఆర్ఎస్ రిప్లై ఎలా ఉంటుందో వేచిచూడాలి.

## హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి గాంధీ ఆసుపత్రిలో సర్వం సిద్ధం




**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందుతున్న నేప థ్యంలో గాంధీ ఆసుపత్రి యంత్రాంగం అప్రమత్తమైంది. ఆసుపత్రి ప్రధాన భవనంలోని మూడు, నాలుగు అంతస్తుల్లో 40 పడకలతో ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేసినట్లు గాంధీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెంట్ సునీల్ కుమార్ తెలిపారు. వాటిలో పురుషులకు 15, మహి ళలకు 5, పిల్లలకు 20 పడకలు కేటాయించింది. హెచ్ఎంపీవీ వైరస్ కరోనా అంత ప్రమాదం కాదని, సాధారణ ఇన్ఫ్లూయెంజా మాత్రమేనని, వెంటనే వ్యాప్తి చెందే ఇటువంటి వైరస్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రి వైద్యనిపుణులు తెలిపారు.ఈ వైరస్ పట్ల ప్రజలు ఆందోళనకు గురవలసిన అవసరం లేదని జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని సూచించారు. నివారణ చర్యలు తీసుకుంటూ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇప్పటివరకు ఈ వైరస్ తో ఒక్క మరణం కూడా సంభవించలేదని అన్నారు.కొవిడ్ నోడల్ కేంద్రమైన గాంధీ ఆసుపత్రిలో 600 ఆక్సిజన్ పడకలు, 450కి పైగా వెంటిలేటర్లు, 400 మానిటర్లు, సుమారు 40 వేల కిలోలీటర్ల లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంకులు, వందలాది ఆక్సిజన్ సిలిండర్లు, పీడియాట్రిక్ వెంటిలేటర్లు అందుబాటులో ఉన్నాయన్నారు

### ఘోరం.. ఫ్రెండ్స్ డబ్బులిస్తానంటే.. రేప్ చేయడానికి ఒప్పుకున్నాడు..

# భార్య ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన ఘటన




**హైదరాబాద్ పెన్ పవర్:**ఉత్తరప్రదేశ్లో డబ్బుల కోసం భార్యను రేప్ చేయడానికి అంగీకరించాడు ఓ భర్త. రేప్ చేసింది మరెవరో కాదు.. అతని ఫ్రెండ్సే. వినడానికి దారుణంగా ఉన్న ఈ ఘటన ఉత్తరప్రదేశ్ లోని బులంద్ శహర్ లో జరిగింది. మూడేళ్లుగా జరుగుతున్న ఈ ఘోరంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బయట పడింది ఈ ఘటన. బులంద్ శహర్ కు చెందిన ఓ మహిళ (35) తనను ఇద్దరు మూడేళ్లుగా అత్యాచారం చేస్తున్నరని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తన భర్త ఫ్రెండ్స్ తనను రేప్ చేశారని, తన భర్త అనుమతితో ఇదంతా జరిగిందని ఫిర్యాదులో పేర్కొంది మహిళ. మహిళ భర్త సౌదీ అరేబియాలో ఆటోమొబైల్ మెకానిక్ వర్క్ చేస్తున్నాడు. అయితే డబ్బుల కోసం తన ఫ్రెండ్స్ ను రేప్ చేయడానికి అనుమతించాడని మహిళ పేర్కొంది. అయితే ఫ్రెండ్స్ రేప్ చేస్తుంటే కూర్చొని వీడియోలో చూసి ఆనందించేవాడని మహిళ వాపోయింది. ఈ విషయం ఎవరికైనా చెబితే విడాకులు ఇస్తానని బెదిరించాడని తెలిపింది. ఏడాదికోసారి తన భర్త ఇండియా వచ్చే వాడని, వచ్చిన తర్వాత కూడా అతని ఆలోచన మారలేదని తెలిపింది. తన పిల్లల భవిష్యత్తు కోసం ఇన్నాళ్లు ఈ ఘోరాన్ని భరిస్తూ వచ్చానని చెప్పింది. ఏదైతే అదైతుందని సాహసంతో పోలీస్ కంప్లైంట్ ఇచ్చానని మహిళ తెలిపింది. యితే సదరు మహిళకు జరుగుతున్న అన్యాయం గురించి తమకు తెలియదని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. కంప్లైంట్ ఇస్తానని తన సిస్టర్ చెప్పడంతో భార్య భర్తలకు గొడవ జరిగిందని, ధైర్యం చేసి పోలీస్ కంప్లైంట్ ఇచ్చిందని ఆమె సోదరుడు అన్నాడు.

మహిళ ఫిర్యాదు మేరకు కంప్లైంట్ రిజిస్టర్ చేశారు పోలీసులు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. త్వరలోనే అరెస్టు చేసి విచారణ జరుపుతామని పోలీసులు తెలిపారు.

### భార్యను చూస్తూ ఎంతసేపు ఇంట్లో ఉంటారు..

# ఆఫీసుకు వచ్చి పని చేయండి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆఫీసులో ఎంత సేపు పని చేయాలి.. ఆఫీస్.. ఫ్యామిలీ వర్క్ బ్యాలెన్స్ ఏంటీ.. వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల కంపెనీలు ఎలా నష్టపోతున్నాయి.. ఇప్పుడు చేస్తున్న 8 గంటల వర్క్ టైం అనేది చాలా చాలా తక్కువా.. ఇప్పుడు దేశంలో జరుగుతున్న చర్చ ఇదే.. మొన్నటికి మొన్న ఇన్ఫోసిస్ మాజీ చైర్మన్ నారాయణ పూర్తి అయితే 14 గంటలు పని చేయాలంటూ కామెంట్స్ చేస్తే.. ఇప్పుడు ఎల్ అండ్ టీ చైర్మన్ మరో అడుగు ముందుకేశారు.. ఇంట్లో పెళ్లాన్ని చూస్తూ ఎంతసేపు ఉంటారు.. ఆఫీసులకు వచ్చి పని చేయండి అంటూ ఘాటుగానే స్పందించారు. వర్క్ ఫ్రమ్ హోం అనేది లేదని ఈ లెవల్లో ఘాటుగా కామెంట్స్ చేసి సంచలనం రేపారు.ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేయాలని ఆ మధ్య ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కామెంట్స్ చేస్తే .. అప్పట్లో చర్చనీయాంశం అయ్యాయి. దీనిపై చాలా మంది నుంచి విమర్శలు కూడా వచ్చాయి. పాశ్చాత్య దేశాలలో వారానికి 50 గంటలు పనిచేస్తుంటే మీరేంటి.. 70 గంటలు అంటారని చాలా మంది ప్రశ్నించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త అదానీ స్పందిస్తూ.. వారానికి 70 గంటలు పనిచేస్తే.. నా భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోతుందని సెటైర్లు వేశారు.

తాజాగా L&T ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ అంతకంటే ఒక అడుగు ముందుకేసి వ్యాఖ్యలు చేయడం సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది.






"భార్యను చూస్తూ ఎంతసేపు ఇంట్లో ఉంటారు.. ఆఫీసుకు వచ్చి పనిచేయండి" అని కంపెనీ మీటింగ్ లో సుబ్రహ్మణ్యన్ కామెంట్స్ చేశారు. ఈ వీడియో ఈ మధ్య బయటకు రావడంతో చర్చనీయాంశంగా మారింది.

చైనా లాంటి దేశాలతో పోటీ పడాలంటే 70 గంటల పని కూడా సరిపోదని, కనీసం 90 గంటలు పనిచేయాలని L&T ఛైర్మన్ అన్నారు. ఆదివారం కూడా పనిచేయాలా అని ఎంప్లాయ్స్ ప్రశ్నిస్తే.. ఆదివారాలు కూడా చేయాలని నేను అనను.. ఒకవేళ పనిచేస్తే చాలా సంతోషిస్తా. కానీ వారానికి 90 గంటలు పని చేయాల్సిన అవసరం అయితే తప్పకుండా ఉంది" అని ఆఫీస్ మీటింగ్ లో అన్నారు.

L&T ఛైర్మన్ వ్యాఖ్యలకు ఒక ఉద్యోగి ఘాటు రిప్లై ఇచ్చారు. దేశం ఫస్ట్ ప్లేస్ లో ఉంటుందా.. సెకండ్ ప్లేస్ లో ఉంటుందా నాకు అనవసరం.. నేను నా ఫ్యామిలీతో స్పెండ్ చేయాలి. కుటుంబానికి దూరం కాదలచుకోలేదు. ఫ్రెండ్స్, ఫ్యామిలీ, నన్ను ఇష్టపడే వారికి నా అవసరం ఉంటుంది" అని రిప్లై ఇచ్చాడు. ఇంకో వ్యక్తి స్పందిస్తూ.. నారాయణ మూర్తి 70 గంటలు అంటే.. సుబ్రహ్మణ్యన్ 90 గంటలు అంటున్నారు. ఉద్యోగుల సమస్యలు పట్టవా.. ఎంత అహంకారం.. అని ఘాటుగా రిప్లై ఇచ్చాడు.

ఆర్థికంగా దేశం ముందంజలో ఉండాలంటే ఎక్కువ సేపు పనిచేయడం తప్పదని వ్యాపార వేత్తలు అంటున్నారు. ఈ మధ్య కాలంలో వర్క్ కల్చర్ మారిందని, అందరూ పని తక్కువ, లాభం ఎక్కువ రావాలని చూస్తున్నారని.. అందుకోసం వర్క్ కల్చర్ మారాలని కోరుతున్నారు. ఇదే జరిగితే ఎంప్లాయిస్ ఒత్తిడికి గురవ్వటం, అనారోగ్యం పాలు కావటం, తీవ్రమైన పని ఒత్తిడితో ఔట్ పుట్ రాదని మరికొందరు వాదిస్తున్నారు.

# గోదావరి జలాలతో సస్యశ్యామలం



**ఖమ్మం పెన్ పవర్:**,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామని, ఆ దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

గురువారం మంత్రి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తల్లాడ మండలంతో తనకు చాలా రోజులుగా అనుబంధం ఉందని తెలిపారు. రైతు ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సాగర్ పై లిఫ్టు పెట్టి చివరి భూముల వరకు సాగునీరు తీసుకుని వచ్చామని, చెక్ డ్యాం లు నిర్మించామని, తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలో రాబోతున్నాయని మంత్రి తెలిపారు.

గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలని తాను ఆకాంక్షించానని, కృష్ణా జలాలు రాని పరిస్థితుల్లో కూడా గోదావరి నీటితో ఖమ్మం జిల్లాలో సాగునీరు అందాలని, ఈ ప్రాంతం పచ్చగా ఉండాలని ఆలోచించి ఎత్తిపోతల ద్వారా ఖమ్మం జిల్లాకు గోదావరిని తీసుకు వస్తున్నామని, ఇటీవలే పెండింగ్ పనులు పూర్తి చేస్తానని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని అన్నారు.రాబోయే సంవత్సరంలో కృష్ణ జలాలు రావడం ఆలస్యమైనప్పటికీ, గోదావరి నీటితో రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో సాగునీటికి సంపూర్ణ భరోసా అందించేలా సీతారామ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే సంవత్సరానికి సత్తుపల్లి, వైరా నియోజక వర్గాలకు గోదావరి జలాలు చేరుతాయని మంత్రి తెలిపారు.ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మొదటి సంవత్సరంలో రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులు ఖాతాలలో జమ చేశామని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకుని మాఫీ కానీ అర్హులైన రైతులు ఉంటే వివరాలు అందించాలని, వాటికి కూడా రుణమాఫీ చేస్తామని అన్నారు.రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో 12 వేల రైతు భరోసా నిధులు రైతు ఖాతాలలో జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రోజులలో మంచి పంటలు పండి రాష్ట్ర ఆదాయం పెరిగితే రైతులకు ఇచ్చిన మాటను నిలుపుకుంటామని అన్నారు. వివిధ కారణాలతో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజులలో 5 లక్షలు చేరే విధంగా రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు.

రాబోయే ఖరీఫ్ పంట నుంచి ప్రతి పంటకు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతి తగ్గితే, పంట రాని పక్షంలో ఆ లోటును రైతుకు బీమా కంపెనీల ద్వారా భర్తీ చేసే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందిస్తున్నామని అన్నారు.

రైతులు వరి పంట మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్, జాజి, వక్క వంటి పంటలు సాగు చేయాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అవసరమైన మౌళిక వసతులు, గోదాం, పనిముట్లు, తదితరఅందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, పరిపాలన పరంగా రైతులకు వెసలుబాటు ఉండే విధంగా నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు.కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ,రైతుల సంక్షేమమే పరమావధిగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ పని చేస్తున్నదని, 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు త్వరలో వస్తాయని, వరి పంటకు మద్దతు ధరతో పాటు, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతులకు అందడం పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు.

సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లి పరిధిలో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణం ఆగిపోయిందని, ఈ ప్రాజెక్టుపై మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పున ప్రారంభించారని అన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రత్యామ్నాయ కాలువ నిర్మించారని తెలిపారు. మలేషియా నుంచి పామాయిల్ సాగు ఆధునిక పద్ధతులను పరిశీలించి ఇక్కడ మన రైతులచే అమలు చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, పిఏసీఎస్ గంగదేవిపాడు చైర్మన్ తూము వీరభద్రరావు, డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన బ్రతుకులు మారేది ఎన్నడు

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రముఖ గాయకులు సంఘ సేవకులు, కోల్ బెల్ట్ ప్రాంత కళామతల్లి ముద్దుబిడ్డ, గద్దల శశిభూషణ్ స్వరకల్పనలో రూపొందించిన, మన బతుకులు మారేది ఎన్నడు,, ఆడియో వీడియో యూట్యూబ్ ఛానల్,శశి రాగాలు, పేరిట బుధవారం గోదావరిఖని పట్టణంలోని కూరగాయల మార్కెట్ హోల్ సేల్ అసోసియేషన్ అధ్యక్షులు దుండ మల్లేష్ ఆధ్వర్యంలో ఆత్మీయుల మధ్య అంగరంగ వైభవంగా ఆవిష్కరణ జరిగింది, ప్రముఖ జర్నలిస్టు స్వచ్ఛంద సంస్థల సలహాదారులు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఆడియో వీడియో ఆవిష్కరణ కార్యక్రమంలో గోదావరిఖని హోల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది దునీడెమల్లేశం, ప్రముఖ బుల్లితెర వెండితెర దర్శకులు దామెర శంకర్, ప్రముఖ,సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,,లు, అతిథుల అందరి సమక్షంలో ఆవిష్కరించారు, సామాన్య ప్రజల బతుకులను కళ్ళకు అద్దినట్టు ఆడియో వీడియో రూపొందించిన, గాయకులు గద్దల శశి భూషణ్ ను, పలువురు అభినందించారు. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి ప్రజల ప్రధానంగా హోల్ సేల్, కూరగాయల మార్కెట్, చికెన్,మటన్, ఫిష్ మార్కెట్ వ్యాపారులతో అవినాభావ సంబంధంతో పాటు మార్కెట్ కి వచ్చే వినియోగదారులను ఆత్మీయంగా పలకరించే గద్దల శశిభూషణ్ మరిన్ని ప్రజల బతుకులకు సంబంధించిన వీడియో ఆడియోలు చేయాలని పలువురు అతిథులు కోరారు, మన బ్రతుకులు మారేది ఎన్నడు వీడియోలో నటించిన దామెర రాజేష్ ను కూడా పలువురు అభినందించారు, ఎన్నో వ్యాయా ప్రయాసలకోర్చి ఆడియో వీడియో రిలీజ్ చేసిన గద్దల శశి భూషణ్ ను, కూరగాయల మార్కెట్ చికెన్ మార్కెట్, ఫిష్ మార్కెట్, మటన్ మార్కెట్ అసోసియేషన్ నాయకులు వ్యాపారస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు దయానంద్ గాంధీ అధ్యక్షతన,జరిగిన కార్యక్రమంలో గోదావరిఖని హోల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది, దునీడే మల్లేశం, ప్రముఖ దర్శకులు దామెరశంకర్, ప్రముఖ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, డైరెక్టర్ నగునూరి విజయ్ కుమార్ గోదావరి కళా సంఘాల సమైక్య గౌరవ సలహాదారులు కాశిపాక రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మ్యాదరి వాసు, డాన్స్ మాస్టర్ బీరుక లక్ష్మణ్,ప్రముఖ మేకప్‌మేన్ తిప్ప బత్తిని అంజి,, మటన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి కార్ రాము,చికెన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ముజాహిద్, కూరగాయల మార్కెట్, మటన్ చికెన్ ఫిష్ హోల్ సేల్ మార్కెట్ వ్యాపారులు అసోసియేషన్ నాయకులు, నల్ల రవీందర్ ఆడెపు విటల్ కలవేని సంపత్, ఆడపు చంద్రశేఖర్ చందు మహమ్మద్ ఖలీమ్ ఆర్వి,, సాదిక్, మిట్టపల్లి మొగిలి ,వెంకటేష్ మల్లయ్య పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి హరీశ్‌రావు హౌస్ అరెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:**;మాజీ మంత్రి హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారు. నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండ మునిసిపాలిటీలో పుప్పాల గూడ క్రిన్స్ విల్లాస్?లో హరీష్ రావును పోలీసులు గృహ నిర్భంధం చేశారు. గురువారం మాజీ మంత్రి కెటిఆర్..ఫార్ములా ఈ రేస్ కేసులో ఎసిబి అధికారులు ముందు విచారణకు హాజరు కానున్నారు. ఈక్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి ఉద్రిక్తత ఘటనలు జరగకుండా ముందుగానే జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే హరీశ్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇవాళ ఉదయమే ఆయన నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు.కాగా, నిన్నబిఎల్ఎన్ రెడ్డిని ఎసిబి విచారించారు. దాదాపు 9 గంటలపాటు విచారించిన అధికారులు.. పలు ప్రశ్నలు సంధించారు. ఫ్మార్ముల ఈ-కార్ రేసు కేసులో కీలక సూత్రధారిగా ఉన్న బిఎల్ఎన్ రెడ్డి.. రూ.55 కోట్ల నిధులను ఆర్బీఐ అనుమతి తీసుకోకుండానే ఎఫ్ఈఓకు బదిలీ చేశారు. అయితే, అప్పటి మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు బదిలీ చేసినట్లు ఆయన ఎసిబి అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది.

# కేటీఆర్ సైనికుడు కాదు... ఒక యువరాజు

## మరో సారి తెలంగాణ ప్రజలకు చెవిలో పువ్వు పెట్టదు కేటీఆర్

## కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడు

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ నేతలకు డబ్బు వ్యామోహం లేదంటే ప్రజలు ఎలా నమ్ముతారు. 7 లక్షల కోట్లలో కాంట్రాక్టర్లకు ఎన్ని లక్షల కోట్లు అప్పనంగా ముట్ట చెప్పారు. పాత పాటలు పాడొద్దు కేటీఆర్ గారు కొత్త ముచ్చట చెప్పండి తెలంగాణ ప్రజలు నమ్ముతారని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని మీరు జీర్ణించుకోలేకపోతున్నారనేది తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. కేటీఆర్, మీరు కేసీఆర్ సైనికునివి కాదు, నువ్వు కె సి ఆర్ కొడుకువు మాత్రమే. అధికారం కోల్పోయిన యువరాజుకు మతిభ్రమించి మాట్లాడుతున్నాడు. మీ నాయన 2002లో ఏదైతే నినాదంతో వచ్చాడో ఈరోజు మీరు కూడా అదే నినాదం చెబుతున్నారు తెలంగాణ ప్రజలను నమ్మే పరిస్థితిలో లేరు. దళిత ముఖ్యమంత్రి, ఉద్యోగ నియామకాలు కాపల కుక్కని అని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారు. మీరు అప్పు చేసిన ఏడు లక్షల కోట్లు సరైన పద్ధతిలో ఖర్చు చేసుంటే కేజీ టు పీజీ ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతులందరికీ రుణమాఫీ, రైతు భరోసా మరియు హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం ఇవన్నీ అందేవి. దళిత ముఖ్యమంత్రిని చేస్తాం,తెలంగాణకు కాపల కుక్కలాగా ఉంటానని అంటే మిమ్మల్ని నమ్మి తెలంగాణ ప్రజలు ఓట్లేశారు. చేసిన ఏడు లక్షల కోట్లలో అప్పులో లక్ష కోట్లు దండుకున్నది మీ కుటుంబమని అయన అన్నారు.

# తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శిగా యోగితా రాణా

**హైదరాబాద్ పెన్ పవర్:**విద్యాశాఖ సెక్రెటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారిణి యోగితా రాణా నియమితులయ్యారు 2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాణా. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా భాద్య తలు నిర్వహిస్తున్నారు.

అయితే విద్యాశాఖ సెక్రెటరీగా ఉన్న బుర్రా వెంకటేశంను రాష్ట్ర ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియ మించింది. దీంతో ఎన్, శ్రీధర్‌కు అదనపు బాధ్య తలు అప్పగించారు.

తాజాగా యోగితా రాణాను సెక్రెటరీగా నియమించడం తో శ్రీధర్‌ను ఆ బాధ్యతల నుంచి విద్యాశాఖ రిలీవ్ చేసింది.కాగా, ఎన్. శ్రీధర్ కు గనుల శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అదేవిధంగా 2006 బ్యాచ్‌కు చెందిన కే. సురేంద్ర మోహన్‌ను రవాణా శాఖ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది.

ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. యోగితా రాణా.. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. 2002లో సివిల్ సర్వీసెస్‌లో మూడో ప్రయ త్నంలో ఐఆర్‌టీఎస్‌కు ఎంపికయ్యారు.

2003లో సివిల్స్‌లో నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించ డంతో విశాఖ జిల్లాలో ఏడాది పాటు శిక్షణ తీసుకున్నారు.

అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా, రంపచోడవరం ఐటీడీఏ పీఓగా పనిచేశారు. ఆ తర్వాత యూఎన్ డీపీలో మూడున్నరేండ్లు బాధ్యతలు నిర్వహించారు. 2017లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ ఈ-నామ్ అమలులో జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

# ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, పనులపై కలెక్టర్ సమీక్ష

జిల్లాలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, 15వ ఆర్థిక సంఘం ద్వారా వివిధ అభివృద్ధి

పనుల కొరకు మంజూరై చేపట్టిన పనులపై

జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి కలెక్టర్ కార్యాలయములో సమీక్షించారు.




**సిద్దిపేట పెన్ పవర్:**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ద్వారా గ్రామపంచాయతీ, అంగన్ వాడి, సిసి రోడ్లు తదితర పనులు చేపట్టడం జరిగిందని, అందులో ఇప్పటి వరకు అనుమతులు పొందిన అంగన్ వాడి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులకు భూ సమస్యలు ఉన్న వాటి వివరాలు అందించాలని, ఇంకా ప్రారంబించాల్సిన పనుల వివరాలు అంధించాలని తెలిపారు. పనులకు అదనంగా నిధులు అవసరమైతే వాటి వివరాలను తెలియజేయాలన్నారు. అదే విధంగా 15వ ఆర్థిక సంఘం ద్వారా చేపడుతున్న సబ్ సెంటర్ ల నిర్మాణాలను పూర్తి చేయాలని, పనుల పురోగతిని ప్రతివారం సమీక్షిస్తానని, అదే విధంగా అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించడం తో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే కొన్ని నిర్మాణ పనులు ప్రారంభించగ వాటిని ఈ ఆర్థిక సంవత్సరం చివరిలోగా పూర్తి చేయాలని అదే విధంగా టెండర్ దశలో ఉన్న వాటిని త్వరగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగకు తెలంగాణలో ప్రత్యేక బస్సులు




**హైదరాబాద్ పెన్ పవర్:**పండుగకు పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చే ప్రయాణి కులు అధికంగా ఉంటారు వారిని దృష్టిలో పెట్టుకొని పండుగ ముందు రోజుల్లో హైదరాబాద్ నుంచి ఆయా జిల్లాలకు వచ్చే బస్సుల సంఖ్యను పెంచారు. ఆర్టీసీ అధికారులు, ఉమ్మడి జిల్లా లో ఏడు డిపోల నుంచి ఈ ప్రత్యేక బస్సులు నడపను న్నారు.

దిల్‌సుఖ్‌నగర్, ఎల్.బీనగర్, ఉప్పల్, సాగర్ రింగు రోడ్డు ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ క్యాంపులు ఏర్పాటుచేసి అక్కడి నుంచి బస్సులను ఆపరేట్ చేయనున్నారు. రీజనల్ మేనేజర్ ఆధ్వర్యం లో డిపో మేనేజర్లు, ఇతర సిబ్బంది వీటిని పర్యవేక్షించనున్నారు.

13వ తేదీ వరకు, ఆ తరువాత తిరిగి 15 నుంచి 20వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు నడుస్తాయి. ఉమ్మడి జిల్లాలోని ఏడు డిపోల పరిధిలో 400 ప్రత్యేక బస్సులు నడిపేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్ర రాజధాని, సరిహద్దు జిల్లాలకు ఈ బస్సులు నడవనున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసా రి సంక్రాంతి పండుగకు ప్రత్యేక బస్సుల సంఖ్యను ఆర్టీసీ అధికారులు పెంచారు. దసరా పండుగ సందర్భంలో మాత్రమే ప్రత్యేక బస్సులు నడిపే ఆర్టీసీ ఈసారి సంక్రాంతి పండుగకు కూడా ప్రత్యేక బస్సులు నడుపుతోంది.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికుల కు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక బస్సులను పెద్ద సంఖ్యలో నడిపేందుకు ఏర్పాట్లు పూర్తిచేసింది. ప్రయాణికులకు సౌకర్యంతో పాటు ఆర్టీసీకి అధిక లాభా లు సమకూర్చేందుకు ఈ ప్రత్యేక బస్సులు నడపనున్నాయి.

రాష్ట్ర రాజధానితో పాటు ప్రధాన పట్టణాలు, జిల్లా కేంద్రాలు, మండలాలు, గ్రామాలకు పండుగ సందర్భంగా ప్రయాణికులు సొంత ఊళ్లకు వెళ్లేందుకు ఈ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. మరోవైపు విద్యా సంస్థలకు సెలవులు వస్తున్న నేపథ్యం తో పాటు పల్లెవెలుగులు, ఎక్స్ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం దృష్ట్యా రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచుతున్నారు. ఆయా డిపోల పరిధిలో ఎన్ని బస్సులు నడిపించా లనే దానిపై ఇప్పటికే ప్రణాళిక రూపొందించారు.

# ప్రజాభిప్రాయం మేరకే ప్రత్యేక జిపి చేయాలనీ తీర్మానం

**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల, జిల్లా లోనిపెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కొండయ్య పల్లి, పుల్లయ్యపల్లి అనుబంద గ్రామాలు కొండయ్య పల్లి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలంటూ 2016-17 లో అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి అప్పటి మంత్రి,ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ కు అందజేయడం జరిగిందని బతికేపల్లి మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు తెలిపారు.

బుధవారం బతికేపల్లిలోవారు విలేకరులతో మాట్లాడుతూకొప్పుల ఈశ్వర్ సూచనలతో కొండయ్య పల్లి లో గ్రామసభ నిర్వహించడం ప్రజాభిప్రాయ సేకరణ సేకరించడం జరిగిందన్నారు. అప్పటి ప్రజాభిప్రాయ సూచనతోనే గ్రామపంచాయతీగా కావాలంటూ పుల్లయ్య పల్లె, కొండయ్య పల్లె గ్రామస్తులు కోరడం జరిగిందని వారు వివరించారు . అందులో మాజీ జెడపిటిసి లక్ష్మీనారాయణ రెడ్డి వర్గానికి చెందిన వారు, వారి కుటుంబ సభ్యులు మాత్రమే అక్కడి గ్రామస్తులను పోగుచేసుకొని పక్కదారిని పట్టిస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

అప్పటి తీర్మానం ప్రకారం అక్టోబర్ 2023లో గ్రామసభ, గ్రామ పంచాయతీ పాలకవర్గ తీర్మానం చేసి ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు,జిల్లా కలెక్టర్ కు తీర్మానం కాపీ అందజేయడం జరిగిందని వివరించారు.

జీవన్ రెడ్డిని విమర్శించడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని చెబుతూ ఒక కుటుంబ క్షేమం కోసమే పుల్ల య్యపల్లి, కొండపల్లి గ్రామస్తులను క్యాస లక్ష్మీనారాయణ రెడ్డి కుటుంబ వర్గీయులు పోగు చేసుకుని ఉద్దేశపూర్వకంగానే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు.ఇది ఆ రెండు గ్రామాల ప్రజల ఆకాంక్ష మేరకే తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తాటిపర్తి శోభారాణి, ప్రభాకర్ రెడ్డి, మద్దెల విమల సుధీర్, మాజీ ఎం పి టి సి కృష్ణ హరి, మాజీ ఉపసర్పంచ్ జక్కుల మల్లేశం, గ్రామస్తులు మన్నే గంగ రాజం, బాలుసాని మల్లేశం, అనిల్, శ్రీను గౌడ్, అశోక్ గౌడు, పోచంపల్లి రవి, పోచంపల్లి శ్రీను,లచ్చయ్య గౌడ్,

సుంకే అంజయ్య, పర్ష గంగయ్య, పెద్దరాయమల్లు, నంగిసాగర్, దుర్గాప్రసాద్, రవి మద్దెల అశోక్, బాల్సాని అనిల్, దుర్గాప్రసాద్, ముంజ అశోక్ గౌడ్, బాలసాన్ని మల్లేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.